Regd. No. H 18

విడిప్రతి 0-30 పై.

5-12-69 శుక్రవారం

ఎలక్ట్రిక్ రీ-వైండింగు
మరియు
రిపేరింగు పనులకు
భవాని ఎలక్ట్రిక్ మెకానికల్
ఇండస్ట్రియల్ వర్క్సు
(వినాయక సినిమా కాంపౌండులో)
ట్రంకురోడ్డు — నెల్లూరు
ఫోన్: 459.

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 4

6-12-69 తేది
శనివారము నుండి
నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
ARIZONA COLT
కలర్
జాంగో చిత్రానికి మించిన
చిత్రం.

# రాష్ట్రంలో సిండికేట్ భవితవ్యం

## సంజీవరెడ్డిగారు ఇప్పుడు అన్వేషించుకోవలసింది ఒక 'అల్లూరి'ని, ఒక 'బ్రహ్మానందరెడ్డి'ని; దానిమీదనే ఆపక్షం భవిష్యత్తు!

(మా హైదరాబాదు విలేఖరి)

నిజలింగప్పగారి కాంగ్రెస్ కార్యవర్గం ఉత్తరాదిలో నాలుగైదురాష్ట్రాలలో ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలను రద్దుపరచి తాత్కాలిక సంఘాలను నియమించిందికాని, ఆంధ్రప్రదేశ్‌లో ప్రదేశ్ సంఘం దాదాపు పూర్తిగా ప్రధానివర్గం హస్తగతమై ఉన్నప్పటికీ ఇక్కడ ఏ ఎడ్‌హాక్ సంఘాన్ని వేయలేదంటే, ఈరాష్ట్రంలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారికి అటు శాసనసభ పార్టీలోను, ఇటు ప్రదేశ్ సంఘంలోను వున్న బలం దుర్భేద్యమైనదని వేరే చెప్పనక్కరలేదు. ఒకవేళ కాంగ్రెస్‌పార్టీలో తనకు వ్యతిరేకత పెరిగినప్పటికీ, ప్రతిపక్షాల పేరుతో చలామణిఅవుతున్న వర్గాల్లో ఆయన్ను ఆదుకునేవారు ఉన్నారన్న ధీమా ఆయనకు మొదటినుంచీ వుంది. కాగా ఎవరైనా ఆయనబలాన్ని సవాల్ చేయడం సంభవించినప్పుడల్లా, ఎవరో కొందరు కాంగ్రెసేతర శాసనసభ్యులు కాంగ్రెస్‌పార్టీలో చేరుతూ ముఖ్యమంత్రి బలాధిక్యతకు తార్కాణం చూపుతూనేవున్నారు. ఈసారికూడా స్వతంత్ర పార్టీకిచెందిన ముగ్గురు, పీపుల్స్ డెమోక్రటిక్‌పార్టీకి చెందిన ముగ్గురు, ఇండిపెండెంట్ సభ్యులు ముగ్గురు, మొత్తం తొమ్మిది మంది కాంగ్రెస్‌పార్టీలో చేరిపోయారు. నిజానికి మన రాష్ట్రంలో క్రితం రెండు మూడు సంవత్సరాలనుంచి అధికారపార్టీ వ్యవహారాలను పరిశీలించిన వారెవరికైనా ఇక్కడ అధికారంలో నున్నది "బ్రహ్మానందరెడ్డి పార్టీ" అని తోచకపోదు.

పైన ఎన్నిమార్పులువచ్చినా శాసనసభలో ఆయన అనుయాయుల వర్గం చెక్కు చెదరకుండ ఉంటుంది. అనుచరవర్గాన్ని సహచరవర్గాన్ని ఇంతగా ఆకర్షించి నిర్మించుకొని వారి సహాయసంపర్కాన్ని పదిలంగా



కొత్తకాపురం!

నిలబెట్టుకోగల శక్తి సామర్థ్యం బ్రహ్మానందరెడ్డిగారికి వున్నంతగా మన రాష్ట్రంలోకాని ఇతరరాష్ట్రాల్లోకాని, చివరికి వ్యవస్థానిర్మాణంలో ఆరితేరిన చేతులుగా చలామణిఅవుతున్న కామరాజ్, యస్. కె. పాటిల్‌గార్లకుకూడా లేదని చెప్పవచ్చును.

దీని రహస్యమేమిటో వివరించడం కష్టం. ఆయన అధికారంలో లేకపోయినా ఆయన రాజకీయమైన బలం ఇంతగా ఉంటుందా అనే ప్రశ్నవస్తుంది. ఎందుకంటే ఆ పరిస్థితి, పరీక్ష ఇంతవరకు సంభవం కాలేదుకనుక. ఒకవిధంగాచూస్తే, ఒకవేళ కాంగ్రెస్‌పార్టీలో చెప్పుకో దగ్గ సంఖ్యలో సభ్యులు సిండికేటు పంచన చేరడం సంభవించినా, రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితినిబట్టి పార్లమెంటులో ఇందిరాగాంధీగారి ప్రభుత్వాన్ని బలపరచినట్లు, ఆంధ్రలో ఉభయ కమ్యూనిస్టులు వాటిలాంటి వామపక్షీయ ప్రగతిశీలురు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని ఆదుకోంటారనడంలో సందేహంలేదు.

ఇంతవరకు ఒకరకంగా గోడమీద పిల్లివాటంగానున్న నీలం సంజీవరెడ్డిగారు రంగంలోదిగక తప్పలేదు. ఆంధ్రలో ఒక ఎడ్‌హాక్ సంఘమంటూ పెడితే అందులో వుండడానికి, పనిచేయడానికి తగినంతమంది సభ్యులనో వ్యక్తులనో చేరదీయడం ఎంతైనా అవసరమని కామరాజ్, నిజలింగప్పగార్లు గట్టిగా చెప్పడం మూలంగానేమో మొత్తంమీద మంగళవారం రోజున ఇక్కడికి వచ్చారు. పెండెకంటి వెంకటసుబ్బయ్య గారుకూడా వచ్చారు. వీరి ప్రస్తుత వుద్దేశం చాలా పరిమితమైనది. అహ్మదాబాదులో కాంగ్రెస్ మహాసభ జరిగినప్పుడు కొందరైనా ఆంధ్ర నుండి కాంగ్రెస్ ప్రతినిధులు హాజరై, సిండికేట్ మర్యాదను దక్కించడమే వారి లక్ష్యాశయం. వారీ విషయాన్ని దాచకుండా చెప్పేశారు కూడా. అ. భా. కాంగ్రెస్ సంఘంలో అత్యధికంగా ఢిల్లీ సమావేశంలో పాల్గొన్నప్పటికీ, ప్రతినిధుల్లో అలా జరగదని వారు ఆశిస్తున్నారు. అందుకు ప్రాతిపదిక ఏమిటో తెలియదు. మంగళవారం నాటి ఈ నాయకుల చర్చల ధోరణి, వారి సమావేశాల్లో పాల్గొన్నవారి సంఖ్య పరికిస్తే మాత్రం, వీరి ఆశ అడియాస కాక మానదనిపిస్తున్నది. నిజానికి ఒకవైపు బ్రహ్మానందరెడ్డిగారు కొత్తబలాన్ని పుంజుకుంటున్నప్పటికీ, మరొకవైపు ఆయన నాయకత్వంపట్ల కాంగ్రెస్‌వాదుల్లో అసంతృప్తి ప్రబలుతూనేవుంది. ఇది ఒక నిర్దుష్టరూపం దాల్చడంలేదంటే అది నాయకత్వపు సామర్థ్యం ప్రతిభగానే భావించవలసి వుంటుంది.

తమిళనాడులో అధికారం లేకపోయినా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం సిండికేట్ నాయకుల చేతుల్లో వుంది. ఆంధ్రప్రదేశ్‌లో అధికారం, ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం రెండూ మంత్రివర్గీయుల చేతుల్లోనే వున్నాయి. ఇంతవరకు సంజీవరెడ్డిగారికి నమ్మకమైన అనుచరులుగా వుండిన జలగం వెంగళరావు, డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య, టి. సంజీవరెడ్డి గార్లు మంత్రివర్గంలో చేరిపోయి, సిండికేటుకు దూరమైపోయారు. సంజీవరెడ్డిగారు యిక్కడికివచ్చేనాటికి వీరంతాకూడా పర్యటనలపై రాజధానికి దూరంగా వున్నారు. మరియిది దైవికంగా జరిగిందో లేక మరేదైనానో చెప్పలేము. విమానాశ్రయంలో సంజీవరెడ్డిగారిని కలుసుకున్న వారిలో శాసనమండలి ఉపాధ్యక్షుడు ఎర్రం సత్యనారాయణగారు, ఎం.వి.ఎస్. సుబ్బరాజుగారువున్నారు. వీరిద్దరిలో కూడా సిండికేట్‌సంఘాన్ని రాష్ట్రంలో నిర్మించడానికి ఎర్రం సత్యనారాయణగారు సహకరిస్తారో లేదో సందేహాస్పదంగా వుంది. ఆయన తలచుకుంటే హైదరాబాదు నగర కాంగ్రెస్ సంఘమంతా సిండికేట్ పరం కాగలదు. జిల్లాలో తిరిగితే పాతకాంగ్రెస్‌వాదుల్లో కొత్తవారితో అంగబలం కొంత లభ్యంకాకపోదుకాని సంజీవరెడ్డిగారి ప్రస్తుత కోరిక ఇప్పటి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘంసభ్యుల్లో ఎంతమందిని తనవైపు

— తరువాయి 7 వ పేజీలో

DWARAKA

Stockists :
MAFATLAL GROUP MILLS
WHOLE SALE AND RETAIL CLOTH MERCHANTS
TRUNK ROAD — NELLORE
Telephone: 946.

Latest & Moderate Varieties Available.

Rates fixed by the Government & Mills.

నెల్లూరు పత్తేఖాన్‌పేట (టెక్కేమిట్ట) లో

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

ప్రారంభించబడి క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడచుచున్నది



మరపురాని అద్భుతమైన క్రొత్తఫీట్లులో, లెక్కలేనన్ని అడవి జంతువులతో, అనన్యరూప అందాలరాణి
మలేసియాతార మిస్. ట్యూటో
మరియు మిస్టర్ "యూనివర్స్ హెర్క్యులస్ ఆఫ్ ఇండియా"
బిరుదాంకితుడగు మనోహర్ ఐచ్
గారల పనులు చూడవలెనేగాని - చెప్పనలవికాదు.

గ్రాములు : AFFIC

ఫోన్లు : ఆఫీసు : 3825
రెసిడెన్సు : 5400
ఫ్యాక్టరీ : 3141

# నెల్లూరు రైతాంగానికొక నూత్న సౌకర్యం

**** అతి త్వరలో ****

# రామ్‌ప్రసాద్ ఎంటర్ ప్రైజెస్,

## విజయవాడ-2.

పోస్టుబాక్సు నెం. 382 ఉ; 16-27-29 బందరురోడ్డు - విజయవాడ-2

## వారి బ్రాంచి నెల్లూరులో తెరువబడనున్నది

**** వీరు ఈ క్రింది కంపెనీల ఎరువులకు డిస్ట్రిబ్యూటర్లు ****

- ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి-
  సింద్రి అమ్మోనియం సల్ఫేట్, 20 : 20 సుఫల, అమ్మోనియం సల్ఫేట్ నైట్రేట్ మరియు యూరియా (కృష్ణ-గుంటూరు జిల్లాలకు)
- హిందుస్థాన్ స్టీల్ లిమిటెడ్, కలకత్తా వారి-
  అమ్మోనియం సల్ఫేట్ మరియు సోనా 25%
- ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారి ఫుల్‌ఫర్టిలైజర్లు-
  అమ్మోనియం సల్ఫేట్, సి. ఏ. ఎన్. 26% మొదలగునవి.

కొఠారివారి హార్సుబ్రాండ్ సూపర్ ఫాస్ఫేట్ — శ్రీరామ్ మరియు నైవేలివారి యూరియా
అమ్మకమునకు శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి జిల్లాలకు ప్రధాన డిస్ట్రిబ్యూటర్లుగాను

శ్రీరామ్ యూరియా అమ్మకానికి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు
హోల్‌సేల్ సప్లయర్సుగాను నియమింపబడినామని తెలియజేయుటకు సంతోషించుచున్నాము.

సస్యరక్షణకు పనికివచ్చు బర్మాషెల్ - మద్రాసువారి షెల్ కెమికల్సు,
జయలక్ష్మి-తణుకువారి క్రిమిసంహారక మందులుకూడా మావద్ద లభించును

ప్రముఖ వ్యాపారులు సబ్ డీలర్ స్థానాలకు దరఖాస్తులు పంపుకోవచ్చును

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)